# హైదరాబాద్ వార్త

## మణికొండ పందెన్ వాగును పరిశీలించిన సిడిఎంఎ బృందం


లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తున్న సిడిఎంఎ కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి

**నార్సింగి, జూలై 27 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపల్ పరిధిలోని పందెన్‌వాగు, లోతట్టు ప్రాంతాలను గురువారం సిడిఎంఎ బృందం పరిశీలించింది. సిడిఎంఎ సెక్రెటరీ సుదర్శన్‌రెడ్డి, జాయింట్ డైరెక్టర్ కృష్ణమోహన్ రెడ్డి, రీజినల్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి మణికొండ మున్సిపల్ కమిషనర్ ఫల్గుణ్ కుమార్, చైర్మన్ నరేందర్ ముదిరాజ్‌లతో కలిసి వరదనీటివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్న పలు ప్రాంతాలను తిరిగి చూశారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. గత ఏడాది ఇలాగే వర్షాలు కురుస్తున్న సమయంలో చిన్నపాటి అజాగ్రత్త కారణంగా ఓ వ్యక్తి ప్రాణం పోయిందని, మళ్లీ అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విధులు నిర్వహించాలని సూచించారు. వరద నీరు పోయేందుకు మ్యాన్‌హోళ్లను తెరిచిన చోట హెచ్చరిక బోర్డులు విధిగా ఏర్పాటు చేయాలని, లోతట్టు ప్రాంత ప్రజలను ఇళ్లు ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. పాత భవనాలుంటే ప్రాణనష్టం జరుగకముందే వాటిని కూల్చి వేయాలని పేర్కొన్నారు. ప్రజలు అవసరమైతే తప్పా బయటకు రావద్దని, ముఖ్యంగా వానలు కురుస్తున్న తరుణంలో విద్యుత్ స్థంభాలు, చెట్లను ముట్టుకోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ దివ్యజ్యోతి, ఏఈఈ సాయి మౌనిక, బిఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, కౌన్సిలర్ పద్మారావ్ తదితరులు పాల్గొన్నారు.


మూసి పరిసర ప్రాంతాల్లో పర్యటిస్తున్న మంత్రి కెటిఆర్, చిత్రంలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మలక్‌పేట ఎమ్మెల్యే బలాల తదితరులు

## ప్రాణ నష్టం జరగకుండా చేయటమే ప్రధాన లక్ష్యం

**వర్షాలను ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు పనిచేస్తున్నాయి**

**అత్యవసరమైతేనే ప్రజలు బయటకు రావాలి**

**ప్రతిపక్షాలు రాజకీయాలు మాని ప్రజలకు మేలుచేసే పనులు చేయాలి**

**హుస్సేన్‌సాగర్, మూసి పరిసర ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి కెటిఆర్**

**హైదరాబాద్, ధర్నాచౌక్, జూలై 27, ప్రభాతవార్త:** వర్షాలను ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పురపాలక శాఖా మంత్రి కెటిఆర్ తెలిపారు. గురువారం ఆయన అంబర్‌పేట, మలక్‌పేట, ముషీరాబాద్ ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, బలాల, ముఠా గోపాల్, మున్సిపల్ స్పెషల్ సెక్రటరీ అర్వింద్‌కుమార్, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రాస్, ఇతర అధికారులతో కలసి హుస్సేన్ సాగర్ వరద నీటికాలువ, మూసినది పరివాహక ప్రాంతాలు గోల్నాక బ్రిడ్జి, మూసారంబాగ్ బ్రిడ్జి ప్రాంతాల్లో వరద పరిస్థితులను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వరద ఉధృతిపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రాణనష్టం జరగకుండా చూడడమే తమ ప్రాథమిక ప్రాధాన్యతగా పనిచేయాలని, లోతట్టు ప్రాంతాల్లో ఉన్న పరిస్థితులపైన అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతూ ఉండటం వల్ల ప్రజలు కొంత ఇబ్బందులు పడుతున్నప్పటికీ ఎటువంటి ప్రాణ నష్టం కలుగకుండా చూడటమే ప్రధాన లక్ష్యం అన్నారు. హైదరాబాద్ నగరంలోని జీహెచ్‌ఎంసీ కమీషనర్ మరియు ఇతర ఉన్నతాధికారులతో పాటు క్షేత్ర స్థాయిలో ఉన్న సిబ్బంది వరకు అందరూ పనిచేస్తున్నారని తెలిపారు. పురపాలక ఉద్యోగుల అన్ని సెలవలను రద్దు చేయటం జరిగిందని, పరిస్థితిని ఎప్పటికప్పుడు ఫోన్లు, ఇతర మాధ్యమాల ద్వారా సమీక్షిస్తున్నామని పేర్కొన్నారు. డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ అధికారులు, సిబ్బంది కూడా వస్తృతంగా పనిచేస్తున్నారని తెలిపారు. గతంలో ఇలాంటి భారీ వర్షాలు పడితే అనేక ప్రాంతాలు జలమయం అయ్యేవని, ఈసారి నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ద్వారా చేపట్టిన కార్యక్రమాలతో వరద ప్రభావం చాలావరకు తగ్గిందని గుర్తుచేశారు. చెరువులను బలోపేతం చేసే కార్యక్రమాలు చేపట్టామని, 135 చెరువులకు గేట్టు బిగించామని అన్నారు. మూసీ వరదను ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తున్నామని, చెరువులకు గండి పడే ప్రమాదం ఉంటే వాటిని కూడా సమీక్షిస్తున్నామని తెలిపారు. వరద పెరిగే ప్రాంతాలలో ఉన్న పౌరులను అలర్ట్‌చేస్తున్నామని, ఎక్కడికక్కడ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేస్తున్నామని, వర్షాలు తగ్గుముఖం పట్టగానే వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటామని వివరించారు. అత్యవసమైతేనే బయటకు రావాలని ప్రజలకు సూచించారు. ప్రతిపక్ష పార్టీలు రాజకీయాలు మాని, భారీ వర్షాలవల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని హితవు పలికారు. ప్రభుత్వంలోని అన్ని శాఖలు వర్షాలను ఎదుర్కొనేందుకు పనిచేస్తున్నారని, వారి మనోధైర్యం దెబ్బతినకుండా నాయకులు మాట్లాడితే బాగుంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్, బీఆర్‌ఎస్ సీనియర్ నేతలు ఎం.ఎన్.శ్రీనివాసరావు, దూసరి శ్రీనివాస్‌గౌడ్, ముఠా జైసింహ తదితరులు పాల్గొన్నారు.

### తీజ్ పండుగలో మంత్రి మల్లారెడ్డి

**శామీర్‌పేట, జూలై 27 ప్రభాతవార్త :** నాగిశెట్టిపల్లి తండలో జరిగిన తీజ్ పండుగలో కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని నాగిశెట్టిపల్లితండలో గిరిజనులతో కలిసి తీజ్ పండుగ సందర్బంగ మంత్రి మల్లారెడ్డి వారితో నృత్యంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తండలాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని, పలు తండాలను గ్రామపంచాయతీలుగ ఏర్పాటు చేసిందని అన్నారు. గిరిజనులు తీజ్‌పండుగను సంతోషంగ జరుపుకోవటం వారితో పాల్గొనటం సంతోషంగ ఉందన్నారు. వరినా రుతో జరిగిన పూజా కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కృపాకర్‌రెడ్డి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు జి.హరిమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.


బండ్లగూడలో చెరువును తలపిస్తున్న రోడ్డు


బోడుప్పల్‌లో ఇళ్లల్లోకి వచ్చిన వరదనీరు


హుస్సేన్‌నగర్ నుంచి నీరు విడుదల

## వీడనంటోన్న వర్షం..!

**గ్యాప్ లేకుండా దంచికొడుతున్న వాన.. జలమయమైన రోడ్లు.. ఉధృతంగా ప్రవహిస్తోన్న మూసీనది**

**హుస్సేన్‌సాగర్ లోతట్టు ప్రాంతాల ప్రజలకు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ**


హిమాయత్ సాగర్ జలాశయం నుంచి నాలుగు గేట్ల ద్వారా నీటిని ఈసీలోకి వదిలిన దృశ్యం

**హైదరాబాద్, జూలై 27, ప్రభాతవార్త:** నగరాన్ని వరుణుడు వీడనంటున్నాడు. గ్యాప్ లేకుండా కుమ్మేస్తున్నాడు. రాత్రి, పగలు నో బ్రేక్..నిరంతర వాన ధాటి.. ఎక్కడ చూసినా ట్రాఫిక్ జామ్‌లు..నదులను తలపించిన ప్రవాహాలు...రోడ్లన్నీ జలమయం..ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో నగరవాసులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే చాలు..నగరాన్ని అతలాకుతలంచేస్తోంది. ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు జిహెచ్ ఎంసి, పోలీసు ఉన్నతాధికారులు. బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం 5.30 గంటల వరకు 10 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది.ఇక వర్షం నీరు వెళ్లేందుకు దారి లేక..కాలనీలకు కాలనీలే నీట మునిగిపోయాయి. ఇళ్లల్లోకి నీరుచేరి జనాలను ఇబ్బందుల పాలు చేసింది. రోడ్లపైకి నీరు చేరి వాహనదారులు ప్రత్యక్ష నరకాన్ని అనుభవించారు. ఏరియా ఏదైనా వర్షం పడితే రోడ్డు కనిపించకుండా పోయింది.వర్షానికి రహదారులన్నీ జలమయం అయ్యాయి. చెరువులను తలపించేలా మారిన రోడ్లపై రాకపోకలు సాగించేందుకు నగరవాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. నగరంలో కురుస్తున్న భారీ వర్షానికి వీధులన్నీ జలమయమ య్యాయి. రహదారులు చెరువులను తలపించాయి. వరద ఉధృతికి మ్యాన్‌హోళ్లు పొంగిపొర్లడంతో మూతలు పైకి తేలాయి. జనం రోడ్లపై నడవలేని పరిస్థితి తలెత్తింది.వర్షానికి నగరంలో చాలా చోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది.

**మూసారాంబాగ్ బ్రిడ్జిని తాకిన వరద...**

మూసీనది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వస్తున్న వరద మూసారాంబాగ్ వద్ద బ్రిడ్జిని తాకుతూ డేంజర్ బెల్స్ మోగిస్తోంది. ఇప్పటికే పోలీసులు, సిబ్బంది మూసి పరివాహక కృష్ణానగర్, తులసీ రామ్‌నగర్, లంకబస్తీ, కమలానగర్, అంబేద్కర్‌నగర్ ప్రాంతవాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. జంట జలాశయాలకు భారీగా వరద వచ్చి చేరుతోంది. దీంతో ఉస్మాన్‌సాగర్ రెండు గేట్లు, హిమాయత్‌సాగర్ ఆరు గేట్లను ఓపెన్ చేశారు. కిషన్‌బాగ్, పురానాపూల్, జియాగూడ ప్రాంతాల్లో జిహెచ్‌ఎంసి, విపత్తు నిర్వహణ బృందాలు, పోలీసులు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పర్యవేక్షించారు. హుస్సేన్‌సాగర్ లోతట్టు ప్రాంతాల ప్రజలకు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

**విస్తరిస్తున్న నగరానికి అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థ లేక...**

విశ్వనగరం దిశగా హైదరాబాద్ అభివృద్ధి చెందుతోంది. పెద్ద పెద్ద భవనాలు..దిగ్గజ కంపెనీలతో ప్రపంచస్థాయి నగరాలతో పోటీ పడుతోంది. కానీ..రోజు రోజుకు విస్తరిస్తున్న నగరానికి అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం సమస్యకు అసలు కారణంగా కనిపిస్తోంది. హైదరాబాద్ విస్తరించినా..నిజాం కాలంనాటి డ్రైనేజీ వ్యవస్థ ప్రస్తుత పరిస్థితిని తట్టుకోలేకపోతోంది. చిన్న వర్షానికే చిత్తడిగా మారిపోయే పరిస్థితికి కారణమవుతోంది. మూసి కాలువల పరిస్థితి సరిగ్గాలేకపోవడం, అర్బవన్ డెవలప్‌మెంట్ ప్లానింగ్, ఫ్లడ్ మేనేజ్‌మెంట్ సిస్టం సరిగా లేకపోవడంతో..సిటీ స్లోగా రెడ్‌జోన్‌లోకి వెళ్లోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వరదల ప్రభావంపై చాలాసార్లు నిపుణులు అధ్యయనం చేశారు. ప్రభుత్వానికి నివేదికలు కూడా ఇచ్చారు. కానీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా సమస్య ఉంది. వర్షకాలం సీజన్ ప్రారంభం కావడానికి ఓ నెల ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తే వరద ప్రభావం కొంతమేర తగ్గే అఈవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

**జంట జలాశయాలకు కొనసాగుతున్న వరద**

**నార్సింగి, జూలై 27 ప్రభాతవార్త :** రాజధాని నగర శివారుల్లో ఉన్న జంట జలాశయాలలోకి వరద కొనసాగుతుంది. ఎగువ ప్రాంతాలైన వికారాబాద్, చేవెళ్ల, మొయినాబాద్, శంషాబాద్, షాబాద్, మోమిన్‌పేట, శంకర్‌పల్లి మండలాల పరిధుల్లో భారీగా వర్షాలు కురవడం వలన అక్కడి వరద నీరంతా వాగులు, వంకల్లో చేరి జంట జలాశయాలలోకి వస్తున్నాయి. జల మండలి అధికారులు 24.గంటలు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు. వరద ఉధృతిని పరిశీలిస్తూ జలాశయాల గేట్లు ఎత్తి ఈసీ,మూసీ వాగుల్లోకి నీటిని వదులుతున్నారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు, లోతట్టు ప్రాంత ప్రజలకు జల మండలి, పోలీసు, రెవెన్యూ శాఖలకు సంబంధించిన అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. వరద ఉధృతి పెరుగుతుందని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని చాటింపు వేయించారు. బుధవారం రాత్రి నుంచి గురువారం మధ్యాహ్నం వరకు ఎడతెరపి లేకుండా వర్షం కురువడంతో దారులన్నీ గోదారులుగా మారాయి.

**రెండు జలాశయాల వద్ద 4.గేట్లు ఎత్తివేత...**

జంట జలాశయాలైన గండిపేట వద్ద 5,7,9.11గేట్లు ఎత్తి మూసీనదిలోకి వరద నీటిని వదిలి పెడుతున్నారు. గండిపేట జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 1790.అడుగులు(3,90.టిఎంసిలు) కాగా గురువారం సాయంత్రంవరకు 1787.50అడుగులు (3.328టిఎంసి)లకు చేరుకుంది. ప్రస్తుతం ఎగువ ప్రాంతాల నుంచి 2000 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా 4.గేట్లు 2.ఫీట్ల మేర ఎత్తి 852.క్యూసెక్కుల నీటిని వదిలి పెడుతున్నామని జల మండల డిజిఎం నరహరి వివరించారు. అలాగే హిమాయత్ సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 1763.50అడుగులు(2.970టిఎంసిలు) కాగా గురువారం సాయంత్రానికి 1761.50అడుగులు (2.521 టిఎంసిలు)కు చేరుకుంది. వాగుల నుంచి 2200 క్యూసెక్కుల నీరు వస్తుండగా 4.గేట్లను 2.ఫీట్ల మేర ఎత్తి 2750.క్యూసెక్కుల నీటిని ఈసీ వాగులోకి వదిలి పెడుతున్నామని జల మండలి డిజిఎం రేణుక వివరించారు.

**మూసీలో పెరిగిన వరద ఉధృతి :**

గండిపేట జలాశయం వద్ద 4.గేట్లు, హిమాయత్ సాగర్ జలాశయం వద్ద 4.గేట్లు ఒకేసారి ఎత్తి దిగువకు 3,602.క్యూసెక్కుల వరద నీటిని వదిలిపెట్టడంతో ఏకంగా 3,602క్యూసెక్కుల నీరు లంగర్‌హౌస్ బాపూఘాట్ వద్ద ఉన్న మూసీలోకి కలుస్తుంది. దీంతో పాటు లంగర్‌హౌస్, కార్వాన్, జియాగూడ ప్రాంతాలలోని నాలాల నుంచి సైతం పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి మూసీలో కలువడంతో మూసీ ఉధృతుంగా పారుతుంది.


కోదండరామ్‌నగర్‌లో చెరువును తలపిస్తున్న రోడ్డు


ముషీరాబాద్‌లో చెరువును తలపిస్తున్న రోడ్డు


వివేకానందనగర్‌లో చెరువును తలపిస్తున్న రోడ్డు

## భారీ వర్షాలతో నగర ప్రజల జీవనస్థితి దారుణం

**సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయాదేవి**

**సైఫాబాద్, జులై 27 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలకు మహానగరం సమస్యలకు నిలయంగా మారిందని, ముఖ్యంగా గుంతలుగా ఏర్పడిన రోడ్లు, నాలాల వరదలు, బస్తీలు, కాలనీలలో ఉప్పొంగుతున్న డ్రైనేజీలతో హైదరాబాద్ వాసులు భయంకరమైన జీవన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరం 'విశ్వనగరం' అని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నదని, ఈ నగరంలో సురక్షితమైన రోడ్ల వంటి ప్రాథమిక సౌకర్యాల కోసం ప్రజలు ఇప్పటికి వేచి ఉండటం దారుణమన్నారు. పన్నుల రూపంలో ప్రజలు జిహెచ్‌ఎంసికి భారీగా అదాయాన్ని అందిస్తున్నప్పటికీ దాని ప్రతిఫలంగా ప్రజలకు దుమ్ము, దూళీ, గుంతలతో నిండిన రోడ్ల సౌకర్యం కల్పిస్తున్నదని గురువారం నాడిక్కడ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె ధ్వజమెత్తారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నగరంలో ప్రణాళికాబద్దంగా పటిష్టమైన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడంలో జిహెచ్‌ఎంసి పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ నగరంలో ద్వీచక్ర వాహనంపై టెస్ట్ రైడ్ చేసి అధ్వాన్నమైన రోడ్లను పరిక్షించి అప్పుడు హైదరాబాద్‌నగరం గురించి నిజం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. నగర పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తే సహించేది లేదని, ప్రజల హక్కుల రక్షణకై సిపిఐ ఉద్యమిస్తుందని ఛాయాదేవి హెచ్చరించారు.

### నేడు శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారికి ఐదు వారాల సాక



**బేగంపేట జూలై 27,ప్రభాతవార్త :** సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో నేడు ఐదు వారాల సాక పోసే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.ఆషాడ బోనాల జాతర సందర్బంగా అమ్మ వారు తనకు ఐదు వారాల పాటు సాక సమర్పించాలంటూ కోరిన నేపథ్యంలో ఆలయ ఈఓ గుత్తా మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఐదు వారాల పాటు సాక సమర్పించేందుకు ఏర్పాట్లు చేసారు.ఇందులో భాగంగా శుక్రవారం జరగనున్న ఈ కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొంటున్నారు. దీనికి కోసం ఆలయంలో ముందస్తు ఏర్పాట్లు చేసారు.భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మ వార్లకు సాక సమర్పించాలని ఈ ఓ కోరారు.

## బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలి:విహెచ్ డిమాండ్


ముసారంబాగ్ చాదిని బ్రిడ్జిలో వరద నీరును పరిశీలిస్తున్న వి.హెచ్

**హైదరాబాద్, జూలై 27 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వానికి వరదలు వచ్చినప్పుడే అంబర్‌పేట ముసారంబాగ్ చాదిని బ్రిడ్జిలు గుర్తుకు వస్తాయని రాజ్యసభ మాజీ సభ్యుడు, ఎఐసిసి కార్యదర్శి వి.హనుమంతరావు ఆరోపించారు. గతంలో రాష్ట్ర మంత్రులు, కెటిఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ నూతన బ్రిడ్జిలను ముసారంబాగ్‌పైన ఏర్పాటు చేస్తామని ప్రకటించారని, చేసిన వాగ్దానంను గాలికి వదిలివేశారని ఆరోపించారు. గురువారం వి.హనుమంతరావు ముసారంబాగ్ చాదిని బ్రిడ్జిలలో పారుతున్న వరద నీటిని సందర్శించి మీడియాతో మాట్లాడారు. తక్షణమే బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని, ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆర్.లక్ష్మణ్ యాదవ్, శంభుల శ్రీకాంత్, పి.రామ్మోహన్‌గౌడ్, షేక్ జమీర్, ముమ్మద్ ఫరీద్, రవికుమార్, శ్రీనివాస్‌రెడ్డి, జహింగీర్, ఆరీఫ్ పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**మైలార్‌దేవ్‌పల్లి, జూలై 27 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ రమేష్ కథనం ప్రకారం.. కాటేదన్ ప్రాంతానికి చెందిన సయ్యద్ అయాన్(21) మహిజా(18) మోహిదీపట్నంలోని కాఫీడేలో పనిచేస్తున్నారు.కాగా గురువారం మధ్యాహ్నం 12 గంటల సమ యంలో అయాన్ బైక్ నడుపుతుండగా,వెనుక మహిజా కూర్చోగా ఆర ంఘర్ నుంచి మెహిదీపట్నం వెళుతున్నారు. కాగా అతి వేగంగా వెళ్తున్న వాహనం రాజేంద్రనగర్ పివిఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్‌వేపై 152 పిల్లర్ వద్ద డివైడర్‌ను ఢీ కొట్టింది.ఈ సంఘటనలో సయ్యద్ అయాన్ అక ్కడకక్కడే మృతి చెందాడు.తీవ్ర గాయల పాలైన మహిజా ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.మహిజా పరిస్థితి ఆందోళన కరంగా ఉందని పోలీసులు తెలిపారు.ఈ కేసును రాజేంద్రనగర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కాలేయం.. కాపాడుకుందాం...

**కనిపించని లక్షణాలు..తెలుసుకునేలోపే శరీరంపై దాడి**

**అవగాహనతోనే వ్యాధికి అడ్డుకట్ట వేసే అవకాశం**

**నేడు ప్రపంచ "హెపటైటీస్ "నివారణ దినోత్సవం**




**హైదరాబాద్, జూలై 27,ప్రభాతవార్త:** మానవ శరీరంలో కీలకమైన భాగం కాలేయం (లివర్). ఇది మనకు తెలియకుండానే హెపటైటీస్ (లివర్‌వాపు)కు గురవుతుంది. దీంతో చాలామంది అనారోగ్యానికి గురవుతున్నారు. ఈ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలి. కాలేయాన్ని కాపాడుకుంటే పదికాలలపాటు ఆరోగ్యవంతులుగా జీవించవచ్చు. హైపటైటీస్‌వ్యాధి సోకిందని తెలియక చాలామంది అనారోగ్యానికి గురవుతున్నారు. కొంత మందిలో వ్యాధి తీవ్రత పెరగడంతో మృత్యువాత పడుతున్నారు. వ్యాధి నివారణకు.. ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రభుత్వాలు చర్యలు చేపడుతున్నాయి. ప్రతి ఏటా జూలై 28వ తేదీన ప్రపంచ హెపటైటీస్ బి నివారణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. మన శరీరంలో కాలేయం విధులు అత్యంత కీలకం, శరీరంలోని ఇతర అవయవాలతో పాటు కాలేయం కీలకమైన పనులను నిర్వర్తిస్తోంది. రక్తాన్ని శుద్ధి చేస్తుంది. ప్రొటీన్లను రక్తం గడ్డకట్టే ప్రొక్టర్స్‌ను తయారుచేస్తుంది. ఇలా శరీరంలో ఉండే లివర్ మనిషి సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడుతుంది.

**హెపటైటీస్ అంటే..**

హెపటైటీస్ ఇది కాలేయానికి సంబంధించిన వ్యాధి. వైద్యభాషలో "హెప"అంటే లివర్, టైటీస్ లేదా ఐటస్ అంటే వాపు అని అర్థం, ఎ,బి,సి,డి, ఇ అనే ఐదురకాల వైరస్‌ల సమూహమే 'హెపటైటిస్'. అందులో ఎ, ఈవైరస్ కలుషిత నీరును తాగడం, ఆహారం తీసుకోవడం వల్ల వస్తుంది. డి అంటే డెల్టా వైరస్ ఇది హెపటేటిస్‌కు చెందిన ఒక వైరస్. ఈవైరస్‌లు ప్రమాదరకమైనవి కావు., బి, సి వైరస్‌లే అనారోగ్యానికి దారితీస్తాయి.

**ఎందుకు వస్తుందంటే..**

సురక్షితం కాని ఇంజక్షన్లు వాడటం, శుద్ధి లేని రక్తమార్పిడి, హెపటైటీస్ వ్యాధి సోకిన తల్లినుంచి బిడ్డకు, అవాంచిత సెక్స్‌వల్ల, ఒకరు ఉపయోగించిన బ్లేడ్లు, రేజర్లు, టూత్‌బ్రెష్‌లు వాడటం, కలుషిత నీరు, ఆహారం తీసుకోవడం వల్ల హెపటైటీస్ వ్యాధి ఒకరినుంచి మరొకరికి సంక్రమిస్తుంది.

**లక్షణాలు ఇవీ..**

కామెర్లు, జర్వం తదితర అనారోగ్య సమస్యలు ఉంటాయి. చాలా మందిలో వ్యాధి లక్షణాలు కన్పించవు. వ్యాధి తీవ్ర ఎక్కువగా ఉంటే కడుపు నొప్పితోపాటు ఉబ్బరం ఉంటుంది. రక్తపు వాంతులు అవుతాయి.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

హెపటైటీస్ నిర్ధారణ రక్తపరీక్ష చేసుకోవాలి. ముందస్తు టీకావేయించుకోవాలి. క్రమం తప్పకుండా చికిత్స పొందడం వల్ల హెపటైటీస్ నివారించవచ్చు.

**ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ..**

హెపటైటీస్ నివారణకు ప్రభుత్వం గట్టి చర్యలు చేపడుతుంది. బిడ్డ జన్మనిచ్చిన 24 గంటల్లోనే ఈ వైరస్ నివారణకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఉచితంగా హెపటైటీస్-బి జీరో డోస్ టీకా వేస్తున్నారు. అలాగే ఈటీకాను విడుతల వారిగా ఎప్పుడెప్పుడు వేసుకోవాలో సూచిస్తున్నారు.

**ప్రతి 12మందిలో ఒకరికి..**

ఈవ్యాధి చాపకింద నీరులా ప్రవేశిస్తుంది. వైద్యుల అభిప్రాయం ప్రకారం ప్రతి 12మందిలో ఒకరు ఈవైరస్‌తో బాధపడుతున్నారు. మరికొందరు ఎక్కువసమస్యతో అవస్థలు పడుతుంటారు. వ్యాధి ఉందని తెలిసేలోపే లివర్ తీవ్ర ఇన్‌ఫెక్షన్‌కు గురవుతుంది. బాధితుల్లో దాదాపు 70శాతంమంది ఇన్‌ఫెక్షన్ బాగా ముదిరిన తర్వాతనే అసలు విషయం తెలుసుకుంటున్నారు. కాగా హెచ్ఐవీతో పోలిస్తే హెపటైటీస్ వైరస్సే ఇతరులకు అధికంగా సోకుతుందని వైద్యులు చెబుతున్నారు.



కమిషనర్‌కు సమస్యలు వివరిస్తున్న మాజీ సర్పంచ్ కావలి గణేష్

## సమస్యలు పరిష్కరించకుంటే ధర్నా చేస్తాం

**మాజీ సర్పంచ్ కావలి గణేష్**

**దుండిగల్, జులై 27 ప్రభాతవార్త :** అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీ విగ్రహం వరకు సిసి రోడ్డుతో పాటు విద్యుత్ సమస్యలను మాజీ సర్పంచ్ కావలి గణేష్, గురువారం మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరావు, విద్యుత్ ఏఈ సురేందర్‌రెడ్డిలను కలిసి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయమై పలుమార్లు అధికారులకు తెలిపినా స్పందించడం లేదని, వర్షకాలం కావడంతో సమస్య మరింత జఠిలంగా మారిందన్నారు. సమస్యలను త్వరగా పరిష్కరించకుంటే గ్రామస్తులతో కలిసి రోడ్డుపై బైఠాయిస్తామని హెచ్చరించారు.

## బంజారాల జోలికి వస్తే బొందపెడ్తాం : కౌన్సిలర్ శంకర్‌నాయక్

**దుండిగల్, జులై 27 ప్రభాతవార్త :** గిరిజన ప్రజల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ ప్రయోజనాలను పొందాలని చూస్తే బొందపెడతామని ఆరో కౌన్సిలర్ శంకర్‌నాయక్ హెచ్చరించారు. గురువారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ బంజారాలను గిరిజనుల జాబితా నుండి తొలగించాలని కోరుతూ కేంద్రమంత్రికి సోయం బాబురావు లేఖ రాయడాన్ని తీవ్రంగా ఖండించారు. బిజెపి తెలంగాణను మరో మణిపూర్‌గా మార్చాలని దురుద్దేశంతో బాబు రావును పావుగా వాడుకుంటుందని తెలిపారు. బిజెపి నాయకులను తండా లలో తిరగనివ్వమన్నారు. బిజెపిలో ఉన్న బంజారాలు మేల్కొని వెంటనే రాజీనామా చేయాలని సూచించారు. లేదంటే మిమ్మల్ని తండాలు నుండి తరిమికొట్టాల్సిన పరిస్థితి నెలకొంటుందని స్పష్టం చేశారు. ఈ విషయమై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెంటనే సమాధానం చెప్ప కుంటే లక్షమంది బంజారాలతో కలిసి బీజేపీకార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. బంజారా యువతీయువకులు, విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు అందరూ ఒకసారి ఆలోచించాలని కోరారు. కార్యక్రమంలో రవీందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్బందులుపడుతున్న లోతట్టు ప్రాంతాల ప్రజలు



కమిషనర్‌కు వినతి పత్రాన్ని ఇస్తున్న కార్పొరేటర్లు

**హైదరాబాద్, జులై 27 ప్రభాతవార్త:** హిమాయత్‌నగర్, మల్కాజ్‌గిరి డివిజన్‌లలో కురుస్తున్న భారీ వర్షాలతో లోతట్టు ప్రాంత ప్రజలు పలు ఇబ్బందులకు గురవుతున్నారని, అధిక ఫోర్సును నియమించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని ఆ డివిజన్‌ల కార్పొరేటర్లు జి.మహాలక్ష్మీ రామన్‌గౌడ్, శ్రవణ్ జిహెచ్‌ఎంసి అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం వారు జిహెచ్‌ఎంసి కమీషనర్ రోనాల్డ్ రోస్‌ను కలిసి డివిజన్‌లలోని పరిస్థితులు వివరించారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలను పరామర్శించిన గజ్జెల



ఇందిరమ్మ నగర్ శ్రీలంక బస్తీలో పర్యటించి ప్రజలను పరామర్శిస్తున్న గజ్జెల నాగేష్

**బేగంపేట జులై 27, ప్రభాతవార్త :** వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో కంటోన్మెంట్ నియోజకవర్గం వార్డు 2 ఇందిరమ్మనగర్ శ్రీలంక బస్తీలో తెలంగాణా స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ గజ్జెల నాగేష్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా వర్షాలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై వారిని ఆరా తీసారు. లోతట్టు ప్రాంతం కావడం పక్కనే నాలా ఉండటంతో నీరు అధికంగా నిల్చి ఉంటుందని ప్రజలు గజ్జెల దృష్టికి తీసుకు వచ్చారు. స్పందించిన ఆయన వెంటనే అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. బస్తీల్లో నిల్చిన వర్షపు నీటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించే ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

**భారీ వర్షాలకు నేలకొరిగిన భారీ వృక్షం...**

**బేగంపేట జులై 27, ప్రభాతవార్త :** కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధి లోని వార్డు 3 ఇందిర ప్రస్థా, బ్యాంకు కాలనీ రోడ్డులో మెయిన్ రోడ్డుపైన భారీ వర్షానికి పడిపోయిన చెట్టును తెలంగాణా స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ గజ్జెల నాగేష్ తొలగింపజేసారు. గురువారం తెల్లవారు ఝామున వర్షానికి ఈ ప్రాంతంలో భారీ వృక్షం నేలకొరిగింది. దీంతో ఈ మార్గంలో రాకపోకలకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయం తెల్సు కున్న గజ్జెల నాగేష్ వెంటనే రోడ్డు మీద పడిపోయిన చెట్టు కొమ్మలను కట్ చేయించి రాకపోకలకు మార్గం సుగమం చేసారు. వెంటనే విద్యుత్ సరఫరాను కాలనీలో పునరుద్ధరించాలంటూ అధికారులకు సూచించారు.

## సినారె రచించిన లలిత గీతాలు సుగంధ పరిమళాలు

**చిక్కడపల్లి, జులై 27 ప్రభాతవార్త:** భాషలో భావనలో సినారె రచించిన లలిత గీతాలు సుకుమారంగా సుగంధ పరిమళాలు వెదజల్లుతాయని ప్రముఖ పాత్రికేయులు, నేటినిజం పత్రిక ఎడిటర్ బైసా దేవదాస్ అన్నారు. ప్రముఖ సాహితీవేత్త, సినీకవి, దర్శకులు డాక్టర్ వడ్డేపల్లి కృష్ణకు ఆత్మీయ సత్కార కార్యక్రమం రాగరాగిణి సాహితీ, సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.రమణకుమారి, ఎంవి.సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాలలిత కళావేదికలో జ్ఞానపీఠ పురస్కారగ్రహీత, పద్మభూషణ్ డాక్టర్ సి.నారాయణరెడ్డి 92వ జయంతి సందర్భంగా జరిగింది. ముఖ్యఅతిథులుగా బైసా దేవదాస్ హాజరై ఈ పుర స్కారాన్ని డాక్టర్ వడ్డేపల్లి కృష్ణకు అందించి గౌరవించారు. వడ్డేపల్లి కృష్ణ తెలంగాణ మట్టి నుంచి కవిగా ఎదిగారని, ఆయన గీతాల్లో సినారె శైలి, దేవులపల్లి శాస్త్రి ముద్ర కనిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నేటినిజం పత్రిక ఎడిటర్ బైస దేవదాస్, ప్రముఖ కవి చిక్కా రామదాసు తదితరులు పాల్గొన్నారు. 'సినారె సినీరాగాలు' సినీ విభావరిలో ఎంవి.రమణకుమారి నిర్వహణలో గాయనీ గాయకులు కనక, లలిత, శాంతి, శైలజ, పద్మావతి, ఎస్.పద్మ, మోహనకృష్ణ, చంద్రశేఖర్, ప్రభుకుమార్ తదితరులు గానం చేయగా కార్యక్రమానికి వ్యాఖ్యాతగా ఎం.ఆనంద్ వ్యవహరించారు.



వడ్డేపల్లి కృష్ణకు సినారె స్మారక పురస్కారాన్ని ప్రదానం చేసిన దృశ్యం

# పాఠశాల విద్యలో జాతీయ విద్యావిధానం ఓ మైలురాయి

**జవహర్ నవోదయ డిప్యూటీ డైరెక్టర్ గోపాలక్రిష్ణ**



సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ డైరెక్టర్ గోపాలక్రిష్ణ తదితరులు

**గచ్చిబౌలి, జులై 27 ప్రభాతవార్త :** మూడేళ్ల క్రితం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం(ఎన్ఈపి) 2020 పాఠశాల విద్యలో ఓ మైలురాయిగా నిలుస్తుందని జవహర్ నవోదయ విద్యాలయ సమితి డిప్యూటీ డైరెక్టర్ టి.గోపాలక్రిష్ణ అన్నారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ(ఎన్ఈపి) 2020 3వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించు కుని గోపన్‌పల్లిలోని జవహర్ నవోదయ విద్యాలయం లో సమావేశం ఏర్పాటు చేశారు. నవోదయ విద్యా లయ సమితి రీజనల్ కార్యాలయం, నవోదయ లీడర్‌షిప్ ఇనిస్టిట్యూట్(ఎన్ఎల్ఐ), రంగారెడ్డి జవ హర్ నవోదయ, గచ్చిబౌలి కేంద్రీయ విద్యాలయ, హెచ్‌సియు కేంద్రీయ విద్యాలయాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి టి.గోపాలక్రిష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ విద్యావిధానంతో మూడేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి, మార్పులను విశ్లేషించు కుంటూ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్తగా ప్రవేశపెట్టిన జాతీయ విద్యావిధానం పాఠ శాల విద్యలో ఎంతో మార్పు తీసుకొచ్చిందన్నారు. నేటి విద్యార్థులను గ్లోబల్ సిటిజన్స్‌గా రూపొందిం చడంలో జాతీయ విద్యావిధానం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. గతంలో పాఠశాల విద్యా విధా నం టీచర్ సెంట్రిక్‌గా ఉండేదని, మారిన విధానం తో స్టూడెంట్ సెంట్రిక్ విద్యా విధానం అందుబాటు లోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం విద్యార్థుల నుంచి జాతీయ విద్యావిధానం ఫలితాలను చూస్తున్నా మన్నారు. ఈ విధానం కోసం టీచర్లకు సైతం ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని అన్నారు. 2021 నుంచి ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశా మని, ఉత్తమంగా బోధించే ఉపాధ్యాయుల పాఠా లను డిజిటల్ పద్ధతిలో నిక్షిప్తం చేసి టీచర్లు, విద్యా ర్థులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింద న్నారు. ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక విద్యా విధానంతో బోధన చేపడుతున్నా న్నారు. చదువు జీవితాన్ని నేర్పే విధంగా ఉండాలనే ఉద్దేశంతో 6వ తరగతి నుంచే ఒకేషనల్ కోర్సులు నేర్చుకునే విధంగా శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. జెఎన్‌వి అసిస్టెంట్ కమిషనర్ అభిజిత్ మెహ్రా మాట్లాడుతూ మూడేళ్లుగా జాతీయ విద్యా విధానం తో సాంప్రదాయ విద్యావిధానం స్థానంలో పోటీ విద్యా విధానం అందిస్తున్నట్లు తెలిపారు. ఫలితా లను తరగతి గదుల్లో ప్రదర్శన ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. వ్యవసాయాన్ని పరిచయం చేసే విధంగా కిచెన్ గార్డెన్, సోషల్ సైన్స్ పార్కులు, ఓపెన్ స్పేస్ మార్క్స్ పార్కు, స్కిల్ ఎడ్యుకేషన్‌ను అందిస్తు న్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ బాలక్రిష్ణతోపాటు జవహర్ నవోదయ, కేంద్రీయ విద్యాలయాల ప్రిన్సిపాల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## త్వరలో ఉద్యోగుల సమస్యలు పరిష్కారం

**టిఎన్‌జివో జిల్లా అధ్యక్షుడు ముజీబ్ హుస్సేనీ**

**గన్‌ఫౌండ్రి, జులై 27 ప్రభాతవార్త:** టి.ఎన్.జి.ఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం సభ మూడవ రోజు విద్యాశాఖ టిఎన్‌జిఓ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లా ఉద్యోగల అన్ని సమస్యలు త్వరలో పరిష్కరించబడతాయని, పిఆర్‌సి 2023 తీపి కబురును సిఎం కెసిఆర్ జారీచేస్తారన్నారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ నిర్మూలన, పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నార. ఈ.హెచ్.ఎస్.జి.ఓ 317లో నష్టపోయిన ఉద్యోగులకు, ఇతర ఉద్యోగుల సర్వీస్ విషయాలు వచ్చే నెల 3వ తేదిన ఉస్మానియా మెడికల్ కళాశాల ఆడిటోరియంలో జరిగే సమా వేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎస్. విక్రమ్‌కుమార్, కార్యానిర్వాహక అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, కోశాధికారి బాల్‌రాజ్, విద్యాశాఖ విభాగం టిఎన్‌జిఓ ప్రతినిధులు డేవిడ్, భాస్కర్, ఎస్.డి.ప్రేమ్‌కుమార్, జిల్లా నాయకులు కె.శ్రీనివాస్, ఖాలేద్, వెంకటేష్, శంకర్, శ్రీధర్, ముఖీం ఖురేషీ, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

## ఆహ్లాదకరం షేక్స్పియర్ విరచిత స్వప్నవసంతం



స్వప్నవసంతం నాటకంలో దృశ్యం

**రవీంద్రభారతి, జులై 27 ప్రభాతవార్త :** ప్రతీనెలా నాటక ప్రదర్శనతో నాటకప్రియులకు వినోదం కలిగిస్తూ రంగస్థల కళాకారులను ప్రోత్సహిస్తూ అభివృద్ధి ఇతోధికంగా తోడ్పడుతున్న ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసరంజని హైదరాబాద్ ఆధ్వర్యంలో బి స్టూడియో వారి సమర్పణలో ప్రపంచ ప్రఖ్యాత నాటక రచయిత విలియం షేక్స్పియర్ విరచిత ఎ మిడ్ సమ్మర్ నైట్స్ డ్రీమ్ ఆధారంగా రవీంద్రభారతి ప్రధాన మందిరంలో గురువారం రాత్రి 6.45 గంటల నుండి స్వప్నవసంతం హాస్యనాటకం అద్భుతంగా ప్రదర్శింపబడింది. తెలుగు సేత/అనుసరణ రాజీవ్ వెలిచేటి; జాన్ బషీర్ డిజైన్ అండ్ డైరెక్షన్‌లో రాజుగారి వివాహ ముహూర్తానికి జరిగే సన్నాహాల మధ్య రెండుజంటల కలహ కుతూహలమే నడకగా... ఒక ఔత్సాహిక నాటకబృందం రాజుగారి పెళ్లిరోజు వేయబోయే అందరికీ చక్కిలిగింతలు పెట్టించే పిట్టకథాంశంతో ప్రధానపాత్రల్లో నవనీత్, నరేష్, సూర్యరాజ్, వేదారెడ్డి, ప్రదీప్, శ్రావ్య, అనూష, సంజన, శివకృష్ణ, సింధు, శరత్, జగన్ యోగిరాజ్, అరుణ్, గౌతమ్, సాయికృష్ణ తదితరులు నటించిన స్వప్నవసంతం నాటకం విజయవంతంగా ప్రదర్శింపబడి అధికసంఖ్యలో విచ్చేసిన రంగస్థలప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులకు హాస్యరసాన్నిపంచి ఆనందలోకంలో విహరింపజేసింది.

## హోంగార్డులను పర్మినెంట్ చేయాలి : సకినాల నారాయణ

**హైదరాబాద్, జులై 27 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న 14వేల మంది హోంగార్డులను పర్మినెంట్ చేయాలని ఆల్ ఇండియా హోంగార్డు వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర పూర్వ చైర్మన్ సకినాల నారాయణ డిమాండ్ చేశారు. గతంలో సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఆ దిశలో చర్యలు తీసుకోవాలని, చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, అన్యాయంగా విధుల నుంచి తొలగించిన వారికి కోర్టు ద్వారా ఉత్తర్వులు తెచ్చుకున్నవారికి ఎలాంటి షరతులు లేకుండా విధుల్లోకి తీసుకోవాలని, రిటైర్‌మెంట్ అయిన వారికి డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లను ఇవ్వాలని, 'గుడ్‌సర్వీస్' కింద రూ.10లక్షల రివార్డు ఇస్తూ రిటైర్‌మెంట్ చేయాలని, రిటైర్‌మెంట్ వయోపరిమితి 65 సంవత్సరాలకు పెంచాలనని, మా న్యాయమైన సమస్యల విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి నష్టం లేదని, కాని రాష్ట్రంలోని హోంగార్డుల కుటుంబాలు రోడెక్కె పరిస్థితిని కొంత మంది నాయకులు, అధికా రులు కుట్రలు చేస్తున్నారని, సిఎం కెసిఆర్ చర్యలు తీసుకోవాలని కోరారు.

## వర్షాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి...

**కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్**

నాచారం. జులై 27 ప్రభాతవార్త: వర్షాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని నాచారం కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ సూచించారు. వరుసగా కురుస్తున్న వానల నేపథ్యంలో గురువారం అధికారులు, నాయకులు, కార్యకర్తలతో కార్పోరేటర్ కలిసి డివిజన్‌లో పర్యటించారు. డివిజన్ పరిధిలోని కార్తికేయనగర్ ప్రధాన రోడ్డులో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణం కొంత మిగిలి ఉండటంలో నాలాప్రవాహం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అధికారులు నాలా చుట్టు బారికేడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ.లింగారావు, నాచారం ఇన్స్‌పెక్టర్ నందీశ్వర్ రెడ్డి, నాయకులు సాయిజన్ శేఖర్, మేకల ముత్యం రెడ్డి, కట్టబుచ్చన్న గౌడ్, అంజి, రమేష్, మధు, అనిల్, రఫిక్, చిన్న, హరిప్రసాద్, శ్రీనివాస్ తధితరులు పాల్గొన్నారు.




కంటోన్మెంట్ బోర్డులో సమావేశమైన దృశ్యం

## కంటోన్మెంట్ బోర్డు సమావేశంలో కీలక నిర్ణయాలు

**కంటోన్మెంట్, జులై 27 ప్రభాతవార్త :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ కార్యా లయంలో పాలకమండలి సమావేశం జరిగింది. బ్రిగేడియార్ ఏ. సోమశంకర్ అధ్యక్షతన కంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్ ఆధర్యంలో బోర్డు నామి నేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ తదితర అధికారులతో సమావేశం కొనసాగింది. పలు అంశాలు చర్చించి ఆమోదించారు. రోడ్డు, తాగునీరు, వీధి దీపాలు తదితర ప్రజా అవసరాలను దృష్టిలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. కంటోన్మెంట్‌లో ప్రస్తుతం వర్షాకాలం సందర్భంగా తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. నూతన భవన నిర్మాణాలకు, అస్పత్రుల నిర్మాణాలకు, అభివృద్ధి కార్యాక్రమాలపై చర్చించారు. వివిధ నిర్మాణాల కోరకు దరఖాస్తు చేసుకున్న పనులను పరిశీలించారు. ఎజెండాలోని పలు అంశాలను చిర్చించి విధానాలకు లోబడి చేయాలని నిర్ణయించారు.

## నేషనల్ ఎనర్జీ సెక్రటరీని కలిసి ఆలిండియా పవర్ ఇంజనీర్స్



పంకజ్ అగర్వాల్‌తో శైలేంద్ర దూబే, రత్నాకర్‌రావు తదితరులు

**హైదరాబాద్, జులై 27,ప్రభాతవార్త:** ఆల్ ఇండియా పవర్ ఇంజనీర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం ఎనర్జీ సెక్రటరీ ఆఫ్ ఇండియా పంకజ్ అగర్వాల్‌ను కలిశారు. ఢిల్లీలోని పంకజ్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. ఏఐపిఈఓఫ్ చైర్మన్ శైలేంద్ర దూబే ,సెక్రటరీ జనరల్ పి.రత్నాకర్‌రావు తదితరులు విద్యుత్‌రంగం ప్రైవేటీకవరణ వల్ల జరిగే నష్టాలను వివరించారు. దేశవ్యాప్తంగా ఉన్న రైతాంగాన్ని, గృహ వినియోగదారులకు, పారిశ్రామిక రంగ వినియోగదారులకు సేవలందించాలంటే విద్యుత్ రంగం ప్రైవేటీకరణ చేయడం ఆపేయాలన్నారు. ఒకవేళ విద్యుత్ కేంద్ర ప్రభుత్వం విద్యుత్ బిల్లు పెడితే మెరుపుసమ్మెకు దిగుతామన్నారు.

## బిఆర్ఎస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు : మాజీ మేయర్ కార్తీకరెడ్డి

**అడ్డగుట్ట, జులై 27 ప్రభాతవార్త :** మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఈసారి ప్రజలు బుద్ధి చెబుతారని బీజేపీ సీనియర్ నాయకురాలు, మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి అన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అడ్డగుట్టలోని మొండిబండ నగర్‌లో కూలిన గుడిసెలను ఆమే గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా బాధితు లను పరామర్శించి రైస్ బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం కార్తీకరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వస్తే తమ బ్రతుకులు మారుతాయని అనుకున్న ఎంతో మంది నిరుపేద ప్రజల జీవితాల్లో ఆవగించ అంత మార్పుకూడా రాక పోవడం అన్యాయమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు గడిచిన మొండిబండ నగర్ బస్తీ ప్రజలకు ఒక్క డబుల్ బెడ్‌రూమ్ కేటాయించకపోవడంవల్ల పేదల సంక్షేమం విషయంలో బీఆర్ఎస్ నాయకులకు ఉన్న చిత్తశుద్ధి కనిపిస్తుందన్నారు. గుడిసెల కూలి నాలుగు రోజులు గడుస్తున్నా బాధితులకు పరామర్శించి సహయం అందజేయడానికి స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ రాకపోవడం సిగ్గుచేటన్నారు. ఇక్కడి బస్తీ ప్రజల ఓట్లు కావాలికాని వీరి సమస్యలు పట్టవా అని ప్రశ్నించారు. ఈ కార్యాక్రమం లో బీజేపీనేతలు మహేష్, ఉదయ్, కళావతి, కుమార్, మంద సురేష్, మొండి బండ నగర్ మహిళా నాయకురాలు ఈరమ్మ, వీరన్న, సంపత్ పాల్గొన్నారు.



బియ్యం బ్యాగులను పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకురాలు బండ కార్తీకరెడ్డి




ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు

## సైనిక అమరవీరులకు ఘన నివాళి

**చిక్కడపల్లి, జులై 27 ప్రభాతవార్త:** భారతదేశంలో పాకిస్తాన్ దురాక్ర మణకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసిన సైనికులు విజయం సాధించి మన జాతీయ పతాకాన్ని సగర్వంగా రెపరెపలాడించిన రోజే కార్గిల్ విజయ దినోత్సవం అని వక్తలు పేర్కొన్నారు. దేశ భద్రత కోసం సరిహద్దుల్లో కంటికి రెప్పలా కాపలా కాస్తూ శత్రుదేశ సైనిక తూటాలకు ఎదురొడ్డి నిలిచి నిర్విరామంగా పోరాడి కశ్మీర్‌లో విజయకేతనం ఎగురవేశారని అన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాల ఎన్‌సిసి విభాగం ఆధ్వర్యంలో కళాశాలకు చెందిన ఎన్‌సిసి విద్యార్థులు 'కార్గిల్ విజయ్ దివస్' సందర్భంగా సైనిక అమరవీరులకు ఘన నివాళి అర్పిస్తూ కళాశాల నుంచి సుందరయ్య పార్కు వరకు జాతీయ జెండాలను చేతబట్టి భారీర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రిషికాంత్, డాక్టర్ రత్నకుమారి, ప్రిన్సిపాల్ భవానీ, ఎన్‌సిసి సీటిఓ అధికారి ఎనుపోతుల వెంకటేష్, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ శ్రీధర్, ఎన్.కుమారస్వామి, డాక్టర్ మాధవి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**డాక్టర్ మనోజ్‌రెడ్డి**

**హైదరాబాద్, జులై 27 ప్రభాతవార్త:** కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తం గా ఉండాలని సుల్తాన్‌బజార్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి హెచ్చరించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా యుపిహెచ్‌సీ, బస్తీ దావాఖానాల్లో వైద్య ఆరోగ్య శాఖ తగు చర్యలు తీసుకుందన్నారు. ఇందులో భాగంగా తమ కేంద్రంలో ప్రత్యేకంగా ప్రజలకు నిత్యం వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నామని, అన్ని రక్త పరీక్షలతోపాటు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికిన్‌గున్యా, జ్వరాల టెస్టులు నిర్వహిస్తూ అన్ని రకాల మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నా మని ఆయన వివరించారు. ఈ వర్షాల వల్ల బ్యాక్టిరియల్, వైరల్ ఇన్‌ఫెక్షన్ వ్యాప్తి చెందే అవకాశం ఉందని, ఇమ్యూనిటి పవర్ తక్కువగా ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలని, సాధారణంగా జలుబు గొంతునొప్పితో ప్రారంభమై ముకు్క కారడం, దగ్గు, ఫీవర్, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయని, ఈ లక్షణాలను గుర్తించగానే వెంటనే వైద్యులను సంప్రదించాలని మనోజ్‌రెడ్డి సూచించారు. అలాగే ప్రస్తుత పరిస్థితుల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని, బయట ఆహారం, ఫాస్ట్‌ఫుడ్, చిరుతిండ్లకు దూరంగా ఉండాలని, వేడిచేసిన అనంతరం వడపోసిన నీటిని మాత్రమే సేవించాలని డాక్టర్ తెలిపారు.

**జైఆంధ్ర సమాచార హక్కు సంఘం**

## తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా ఉదయ్‌కుమార్

**చిక్కడపల్లి, జులై 27 ప్రభాతవార్త:** సాహిత్యరత్న, ప్రముఖ గాయ కుడు, ఉదయరాగం సంస్థ అధినేత బిబి ఉదయ్‌కుమార్ జైఆంధ్ర సమా చార సంఘం అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ గౌరవ అధ్యక్షుడుగా బి.ఉదయ్ కుమార్ నియమితులయ్యారు. సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు సుమిత్రానందన్ ఈ మేరకు ఉదయకుమార్ నియామకాన్ని ధృవీకరిం చారు. ఈ సందర్భంగా బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉదయకుమార్ మాట్లాడుతూ జైఆంధ్ర సమాచార హక్కు సంఘం కార్య వర్గానికి కృతజ్ఞతలు తెలుపుతూ నిజాయితీగా తాను సేవలు అందిస్తానని అన్నారు. ఉదయరాగం సాంస్కృతిక సేవా సంస్థ ఉదయరాగం యూట్యూబ్‌లు నిర్వహిస్తూ సంగీత, సాహిత్య సేవ చేస్తున్నారు. సుమారు 150 వీడియో, ఆడియో ఆల్బమ్స్, కొన్ని సినిమాలు, టీవీ సీరియల్స్‌కు, టీటీడీ, అన్నమాచార్య కీర్తనలను సంగీతార్చన చేస్తున్నారు. సంగీత, సాహితీరత్న బిరుదులు అందుకున్న ఉదయకుమార్ ప్రస్తుతం ఫిలిం సెన్సార్‌బోర్డు సభ్యుడిగా ఉన్నారు.

## ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి : ఎమ్మెల్యే

**చిక్కడపల్లి, జులై 27 ప్రభాతవార్త:** ప్రముఖ విద్యావేత్త, బిఆర్ఎస్ సీనియర్ నేత గోకా నవీన్ ఆధ్వర్యంలో పోచమ్మ దేవాలయంలో బోనాలు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలకు ముఖ్యఅతిథులుగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై పూజలు నిర్వహించారు. ప్రజలు సుఖసంతోశాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, బిఆర్ఎస్ నేతా పెంటారెడ్డి పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న ఇళ్ల యజమానులకు ఆర్థిక సహాయం అందజేత

**కంటోన్మెంట్, జులై 27 ప్రభాతవార్త:** గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా 7వ వార్డులోని శాస్త్రీనగర్, ముత్యాలమ్మ గుడి ప్రాంతాలకు సమీపంలో పాత ఇండ్ల పైకప్పు కూలి దెబ్బతిన్నాయని స్థానికులు తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నె క్రిశాంక్ దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి ఆయా కుటుంబాలను క్రిశాంక్ పరామర్శించి వారికి ఆర్తిక సహాయం అందజేశారు. అలాగే 3 కుటుంబా లకు సహాయక చర్యలుచేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తామని, గృహలక్ష్మి పథకం ప్రారంభం అయిన తరువాత అర్హత ఉన్న కుటుంబాలకు స్థానిక మాజీ బోర్డు సభ్యుడు పి. శ్యామ్‌కుమార్ సహకారంతో పథకం మంజూరు చేసేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యాక్రమంలో స్థానికులతో పాటు మాజీ బోర్డు సభ్యుడు పి.శ్యామ్‌కుమార్, సాయి కుమార్, రాకేష్, గణేష్, శేఖర్, జెస్టిన్ తదితరులు పాల్గొన్నారు.

## లాలాపేట్ ప్రధాన రోడ్డులో మంగళవారం సంతను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వినతి

**తార్నాక, జులై 27 ప్రభాతవార్త:** లాలాపేట్‌లో ప్రతి మంగళవారం వారాంతపుసంతను నిర్వహించేలా ట్రాఫిక్ పోలీసులకు చెప్పాలని కోరుతూ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌కు మార్కెట్ నిర్వాహాకులు, బీఆర్ఎస్ నాయకులు కృష్ణస్వామి, మంత్రి వినోద్ వినతిపత్రాన్ని అందజేశారు. ఎన్నో ఏండ్లుగా ప్రతి మంగళవారం లాలాపేట్ ప్రధాన రోడ్డులో మార్కెట్‌ను నిర్వహిస్తుండటంతో 200 మంది ఉపాదిపొందుతున్నారని ఇటీవల నల్ల కుంట ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్‌కు అంతరాయం కల్గుతుందని మార్కెట్‌ను నిర్వహించకుండా ఇబ్బందులు పెడుతున్నారని పోలీసు అధికారులకు తమ ను మార్కెట్ నిర్వహించేలా చెప్పాలని వారు డిప్యూటీ స్పీకర్‌ను కోరారు. ట్రాఫిక్‌కు ఎలాంటి భంగం కలుగకుండా సాఫీగా వెళ్లేలా చూసుకుంటామని నిర్వహకులు ఆయనకు విజ్ఞప్తిచేశారు. అందుకు ఆయన సానుకూలంగా స్పం దించినట్లు కృష్ణస్వామి పేర్కొన్నారు. అదేవిదంగా టీటీయూసీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డికి వినతిపత్రాన్ని వారు అందించారు.



పద్మారావుగౌడ్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న కృష్ణస్వామి

## రోడ్డు ప్రమాదంలో ఒయూ కాంట్రాక్ట్ ఉద్యోగి మృతి

**తార్నాక, జులై 27 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఓ.యూ కాంట్రాక్ట్ ఉద్యోగి మృతి చెందిన సంఘటన లాలాగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరి గింది. ఏఎస్ఐ రామిరెడ్డి కథనం ప్రకారం.. మానికేశ్వరీనగర్ బస్తీకి చెందిన వెంకటయ్య కుమారుడు జాన్‌కుమార్(35) ఓ.యూ సిమెస్ కిచన్ మేట్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 18న జాన్‌కుమార్ తార్నాక నుంచి లాలాపేట్‌కు నడుచుకుంటూ వెళ్లుతున్నాడు. వెనక నుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం జాన్‌కుమార్‌ను ఢీకొట్టింది. తలకు భలంగా తాకింది. దీంతో అతను గాంధీలో చికిత్సపొందుతూ గురువారం మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పిజి విద్యార్థుల ఫీజులు ప్రభుత్వమే చెల్లించాలి

**బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ డిమాండ్**

**హైదరాబాద్, జులై 27,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఐఐటి, ఐఐఎం చదివే బిసి విద్యార్థులకు మాత్రమే పూర్తి ఫీజులు చెల్లిస్తా మని ప్రకటించడం సరికాదని.. ఇంజనీరింగ్, మెడ సిన్, ఎంబిఏ, ఎంసిఏ వంటి పిజీ కోర్సులు చేదివే విద్యార్థులకూ పూర్తి ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లిం చాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. గురు వారం విద్యానగర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా 5వేలకోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్‌ను బకాయిలుగా పెట్టి ప్రభు త్వం బిసి విద్యార్థులను మోసం చేస్తుందన్నారు. 50 వేలు ఉన్న ఎమ్మెల్యేల జీతాలు 2.5, 3లక్షల వరకు పెంచిన సర్కార్ విద్యార్థుల సంక్షేమ హాస్టళ్ల ల్లో మాత్రం నామమాత్రపు మెస్‌ఛార్జీలు పెంచింద న్నారు. ఇప్పటివరకు ఒక్క బిసి కాలేజీ, గురుకుల హాస్టళ్లకు సొంతభవనం కట్టలేదని.. సెక్రటేరియట్, ఫ్లైఓవర్, స్కైఓవర్, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కట్టడా నికి నిధులు ఉంటాయి కానీ భావి భారత పౌరులు చదువుకునే విద్యార్థులకు సంక్షేమ హాస్టళ్లు కట్టడా నికి నిధులు ఉండవా అని ప్రశ్నించారు. బిసి గురు కులాలకు ఐఏఎస్‌ను ఎందుకు నియమించడలేదని ఐఏఎస్‌ను నియమిస్తే.. వందలాది మంది విద్యార్థు లను ఐఏఎస్‌లుగా తీర్చిదిద్దే అవకాశం ఉంటుంద న్నారు. ప్రభుత్వం వెంటనే ఐఏఎస్‌ను నియమిం చకపోతే వందలాదిమంది విద్యార్థులతో మినిస్టర్ క్వార్టర్స్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్య క్రమంలో విద్యార్థి నాయకులు బిసి వెంకట్, మల్లేష్, భాస్కర్, వినోద్, ప్రవీణ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వేముల రామకృష్ణ

# చాదర్‌ఘాట్, మూసారాంబాగ్‌లలో మంత్రి కెటిఆర్ పర్యటన



చాదర్‌ఘాట్ కాజ్‌వే, మూసారాంబాగ్ బ్రిడ్జి వద్ద మూసీ ప్రవాహాన్ని పరిశీలిస్తున్న మంత్రి కెటిఆర్, ఎమ్మెల్యేలు బలాల, వెంకటేష్ తదితరులు

**మలక్‌పేట, జూలై 27 ప్రభాతవార్త :** భారీగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో చాదర్‌ఘాట్ కాజ్‌వే బ్రిడ్జి వద్ద మూసీ నది పరివాహక ప్రాంతాన్ని మంత్రి కెటిఆర్, మలక్‌పేట, అంబర్‌పేట నియోజకవర్గాల ఎమ్మెల్యేలు అహ్మద్ బలాల, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్, వాటర్ వర్క్స్ ఎండి దానకిషోర్, గ్రేటర్ కమిషనర్ రోనాల్డ్ రోస్‌లతో కలిసి సందర్శించి వరదనీటి ప్రవాహాన్ని పరిశీలించారు. మూసీ ఉధృతిపై చేపడుతున్న సహాయక చర్యల గురించి మంత్రి కెటిఆర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాగా చాదర్‌ఘాట్ కాజ్‌వే, మూసారాంబాగ్ బ్రిడ్జిల వద్ద గతంలోనే నూతన బ్రిడ్జిల నిర్మాణంకోసం నిధులను మంజూరు చేయడం జరిగిందని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల మంత్రి కెటిఆర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో కెటిఆర్ వెంటనే స్పందించి వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టడడం జరుగుతుందని పేర్కొన్నారు. మూసీనది వరద ఉధృతి పెరిగితే మూసారాంబాగ్ బ్రిడ్జి వద్ద వాహనాల రాకపోకలను నిలిపివేసి ట్రాఫిక్‌ను మళ్లించడం జరుగుతుందని ఎమ్మెల్యే బలాల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మూసారాంబాగ్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనితానాయక్, వైస్ చైర్మన్ భూమేష్, మలక్‌పేట నియోజకవర్గ బిఆర్‌ఎస్ ఇంఛార్జి ఆజం అలీ, నాయకులు తీగల అజిత్‌రెడ్డి, చల్లూరి రఘునందన్‌రెడ్డి, పగిళ్ల నర్సింగ్, రాము యాదవ్, రవీందర్‌రెడ్డి, తటవర్తి శ్రీనివాస్, నరేష్, సల్మాన్‌ఖాన్, యాదగిరి, గౌర శశిధర్, పవన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భారీగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో బడంగ్‌పేట్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

**సరూర్‌నగర్, జూలై 27 ప్రభాతవార్త:** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గురువారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అత్యవసర కౌన్సిల్ సమావేశాని న్ని నిర్వహించారు. మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అధ్యక్షతన కమీషనర్ సుమన్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో కురుస్తున్న భారీ వరా ్షల వల్ల కలుగుతున్న సమస్యలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలతోపాటు వరద ముంపు సమస్య ఉన్న ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. అదే విధంగా మ్యాన్‌హోళ్ళ వద్ద ప్రమాద సూచిక బోర్డులు, విద్యుత్ స్థంభాలను సరి చేయించాలని, శిథిలావస్థలో ఉన్న గృహాల్లో ఉంటున్న వారిని తక్షణమే ఖాళీ చేయించాలని నిర్ణయించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా రంగంలో దిగేందుకు ఆరు బృందాలను ఏర్పాటు చేసినట్లు మేయర్ వెల్లడించారు. ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్లద్వారా విపత్కర పరిస్థితులుంటే సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, డిఇఇ జ్యోతి, పలువురు కార్పొరేటర్లు, ఎఇఇ వినీల్‌గౌడ్, సానిటేషన్ ఇన్స్‌పెక్టర్ వి.యాదగిరి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నర్సింగ్‌రావు, ఇరిగేషన్ వర్క్ ఇన్‌స్పెక్టర్ శశికళ, కార్పొరేషన్ మేనేజర్ నాగేశ్ బాబు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

**వర్ష ప్రభావిత ప్రాంతాల్లో మేయర్ పర్యటన...** కార్పొరేషన్ పరిధిలో వర్ష ప్రభావిత ప్రాంతాల్లో గురువారం మేయర్ పారిజాత పర్యటించి వరద పరిస్థితిని, ప్రజా సమస్యలను పరిశీలించారు. ఈ మేరకు ఆమె డిఇఇ జ్యోతికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, ఎర్ర జైహింద్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



కాలనీలలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న చైర్‌పర్సన్ అనురాధ

**తుర్కయాంజాల్, జూలై 27 ప్రభాతవార్త:** ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మున్సిపల్ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ పేర్కొన్నారు. తుర్కయంజాల్ మాసబ్ చెరువు బ్రిడ్జిపై నిలువ ఉన్న నీరు బస్సులు, కార్లు, ఆటోలు స్పీడ్‌గా వెళుతున్న సమయంలో పాదాచారులు, ద్విచక్ర వాహనదారులపై పడుతుండడడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న కమిషనర్ వెంటనే స్పందించి రోడ్డుపై ఉన్న నీటిని మున్సిపాలిటీ సిబ్బందితో తీసివేయించారు. మున్సిపాలిటీ పరిధిలోని నాలాలో పేరుకపోయినా చెత్త చెదారాన్ని కూడా క్లీన్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఎలాంటి సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తెస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్, ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన సీనియర్ నాయకురాలు నిర్మలారెడ్డికి మంత్రి సబితారెడ్డి పరామర్శ

**సరూర్‌నగర్, జూలై 27 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మీర్‌పేట్ కార్పొరేషన్ బిఆర్‌ఎస్ సీనియర్ నాయకురాలు తుమ్మల నిర్మలారెడ్డిని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. కెటిఆర్ పుట్టినరోజున జిల్లెలగూడ వెంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్ళి వస్తూ మీర్‌పేట్‌లో టిడిపికి చెందిన తోరణాల వల్ల ప్రమాదానికి గురై ఆమె తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. అయితే బుధవారం రాత్రి ఆమె బాలాపూర్ చౌరస్తా సమీపంలోని ఎస్‌వి ఆసుప త్రికి వచ్చి నిర్మలను పరామర్శించి డాక్టర్ జ్యోతితో మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, నాయకులు దిండు భూపేష్‌గౌడ్, జె.శ్రీనివాస్‌నాయక్, పద్మారెడ్డి, పల్లె జంగయ్యగౌడ్, మాధవి వెంకటేశ్వరరావు, సిరూర్ బాలరాజ్, శశి, రామిడి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అబ్దుల్ కలాం వర్దంతి సందర్బంగా బిఆర్‌ఎస్ నాయకుల నివాళులు

**వనస్థలిపురం, జూలై 27 ప్రభాతవార్త :** భారత మాజీ రాష్ట్రపతి భారతరత్న డా. ఏపిజె అబ్దుల్ కలాం 8వ వర్దంతి సందర్భంగా వనస్థలిపురం రెడ్ వాటర్ ట్యాంక్ వద్ద స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎల్‌బినగర్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన విగ్రహనికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌గౌడ్ మాట్లాడుతూ రక్షణశాఖలో శాస్త్రవేత్తగా, భారత రాష్ట్రపతిగా దేశానికి ఎంతో సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సేవా సమితి అద్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్, బీరం శ్రీదర్, పెండ్యాల యాదగిరి, బాస్కర్, దేవదాస్, శ్రీనివాస్, అంజయ్య, సుబ్రహ్మణ్యం తదితరులున్నారు .

## చెత్తను తొలగించిన కార్పొరేటర్ శ్రీవాణి



మున్సిపల్ సిబ్బందిచే పనులు చేయిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

**ఎల్.బి.నగర్, జూలై 27 ప్రభాతవార్త :** డ్రైనేజీ ఇతర ప్రాంతాలలో పేరుకుపోయిన చెత్తను సర్వర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్‌కుమార్ తొలగించారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో చెత్త పేరుకుపోవడంతో జిహెచ్‌ఎంసి సిబ్బందితో కలిసి కార్పొరేటర్ గురువారం చెత్తను తొలగింపజేసి పొంగుతున్న డ్రైనేజీలకు మరమ్మతులు చేయించారు. కాలనీలలో వర్షపు నీరు నిలువ ఉన్న ప్రాంతాలలో పర్యటించి వర్షపునీరు నిలవకుండా చర్యలు చేపట్టారు. వర్షం నీరు సులభంగా ప్రవహించడం కోసం కాలువలో ఉన్న చెత్తను తొలగించి ఆ నీరుని నాలా లోకి మళ్ళించడం జరిగిందని కార్పొరేటర్ తెలిపారు.

## ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి నాయకత్వంలోనే నియోజకవర్గ అభివృద్ధి : చంద్రశేఖర్‌రెడ్డి



ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని సన్మానిస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు

**ఎల్.బి.నగర్, జూలై 27 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి నాయకత్వంలోనే ఎల్‌బినగర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని చైతన్యపురిడివిజన్ బిఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఎస్.చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్‌కు చెందిన బిఆర్‌ఎస్ నాయకులతో కలిసివెళ్లి పుష్పగుచ్ఛాన్ని అందజేసి, తలపాగా చుట్టి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ఎక్కడా లేనివిధంగా వందల కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కార మార్గమే ధ్యేయంగా సుధీర్‌రెడ్డి పనిచేస్తున్నారని గుర్తుచేశారు. అంతకుముందు చైతన్యపురిలో నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీతో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మినారాయణ, రామకృష్ణ, కృష్ణ, సంతోష్‌యాదవ్, సాయి, నరేష్, కిషన్, తులసి జాన్‌కిరణ్, జలంధర్, అనిల్, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పవన్, గణేష్, నాగరాజు, నరేష్, వీరబాబు, రాజు, జయశ్రీ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## భారీకేడ్లతో ప్రమాదాల నివారణ : రాంరెడ్డి

**హయత్‌నగర్, జూలై 27 ప్రభాతవార్త:** ఔటర్‌రింగురోడ్డు తారామతిపేట ఎగ్జిట్ నుంచి నాగోల్ వెళ్లే మార్గంలో గౌరెల్లి చౌరస్తా వద్ద తరుచూ జరుగుతున్న ప్రమాదాలను నివారించే క్రమంలో టీపీసీసీ కార్యదర్శి, ప్రచారకమిటీ కార్యనిర్వాహక సభ్యులు దండెం రాంరెడ్డి లక్ష రూపాయల స్వంత ఖర్చుతో బారికేడ్లను వితరణగా గ్రామస్థులకు గురువారం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరెల్లిచౌరస్తాలో తరుచూ ప్రమాదాలతోపాటు కొంత మంది ప్రాణాలు కోల్పోయారని, చాలామంది గాయాలపాలయ్యారని స్థానిక గ్రామస్థుల ద్వారా తెలిసిందన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు సమస్యను తనదృష్టికి తీసుకురావడంతో ప్రమాదాల నివారణకు బారికేడ్లను వారికి అందించినట్లు తెలిపారు. బారికేడ్లతో వాహనాల వేగం తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు విఠల్‌కుమార్, గ్యార రాజు, బసవరాజు, లింగయ్య, శేఖర్ పాల్గొన్నారు.

## బాణాసంచా గోదాంలో అగ్ని ప్రమాదం

**ఉప్పల్, జూలై 27 ప్రభాతవార్త :** రామంతాపూర్ ఎండోమెంట్‌కాలనీలో జనావాసాల మధ్య నిల్వచేసిన బాణాసంచా గోదాంలో అగ్ని ప్రమాదం జరిగింది. అనుమతి లేకుండా నిల్వ ఉంచిన ఈ గోదాంలో ఒక్కసారిగా మంటలు అంటుకోవడంతో దట్టమైన పొగలు వ్యాపించాయి. గురువారం మధ్యాహ్నం 4 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా మంటలు అంటుకోవడంతో స్థానికంగా కలకలం రేగింది. స్థానికులు ఫైర్ స్టేషన్ అధికారులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగి ఉంటుందని గోదాం నిర్వాహకులు పేర్కొన్నారు. ఉప్పల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ముస్లిం, మైనార్టీలకు ఉచితంగా కుట్టు మిషన్లు : కార్పొ రేటర్ గీత ప్రవీణ్

**ఉప్పల్, జూలై 27 ప్రభాతవార్త :** తెలంగాణలో నిరుపేద ముస్లిం, క్రిస్టియన్లకు ప్రభుత్వం ఉచితంగా కుట్టు మిషన్లు ఇవ్వాలని నిర్ణయించిందని స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం చిలుకానగర్ డివిజన్‌కు చెందిన పలువురు ముస్లిం, మైనార్టీల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా కుట్టు మిషన్లు పంపిణీ చేస్తామని, ఒంటరి మహిళలు, వితంతువులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. నిరుపేద మహిళలకు తొలి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మైనార్టీ నాయకురాలు శైనాజ్, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు

**ఎల్.బి.నగర్, జూలై 27 ప్రభాతవార్త :** ప్రజలకు ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగ నరసింహగుప్తా పేర్కొన్నారు. భారీవర్షాల కారణంగా వరదముంపుకు గురైన చైతన్యపురి డివిజన్‌లోని ప్రభాత్‌నగర్, సాయినగర్‌కాలనీలలో కార్పొరేటర్ గురువారం జిహెచ్‌ఎంసి ఏఈ పార్వతి, వర్క్ ఇన్స్‌పెక్టర్ రత్నసాయి, మన్సూన్ బృందంతో పర్యటించి ఎక్కడికి అక్కడ చర్యలు తీసుకోవాలని, కాలనీ వాసులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను కోరారు.

## సహాయ చర్యల్లో నిమగ్నమైన కార్పొరేటర్ శ్వేత

**సైదాబాద్, జూలై 27 ప్రభాతవార్త:** నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఐఎస్ సదన్ డివిజన్ సింగరేణి ఆఫీసర్స్ కాలనీలోని రోడ్లపై వరదనీరు నిలిచిపోవడం, చెట్లు విరిగి రోడ్లపై పడిపోవడంతో కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి పర్యటించారు. రోడ్లపై నిలిచిన నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టడంతో పాటు రోడ్లకు అడ్డుగా పడిపోయిన చెట్ల కొమ్మలను తొలగింప చేశారు. ఈ కార్యక్రమంలో మాన్సూన్ సిబ్బంది, డిఆర్‌ఎఫ్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు : మున్సిపల్ చైర్‌పర్సన్ అనురాధ రాంరెడ్డి

**తుర్కయాంజాల్, జూలై 27 ప్రభాతవార్త:** ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో గురువారం వరదనీరు ప్రవహిస్తున్న ప్రాంతాల్లో తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రామిరెడ్డి పర్యటించి కాలనీ వాసులను అడిగి సమస్యలను తెలుసుకుని ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తుండడంతో అవసరమైతే బయటకి రావాలన్నారు. మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని 24 గంటలు అందుబాటులో ఉంటుందని సమస్యలుంటే వెంటనే సమాచారం అందించాలన్నారు. ప్రజలకు ఇబ్బందులుకలుగకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షురాలు మంగమ్మశివకుమార్, కౌన్సిలర్లు ధనరాజ్, బండారి బాలరాజ్, కుంట ఉదయశ్రీ గోపాల్‌రెడ్డి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, పోలీసులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌ఎన్‌డిపి పనులతో సత్ఫలితాలు : బేతి



పెద్ద చెరువులో వరద నీటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బేతి తదితరులు

**రామంతాపూర్, జూలై 27 ప్రభాతవార్త :** రామంతాపూర్ పెద్ద చెరువు నుంచి వరద నీరు సులువుగా వెళ్లేందుకు కొత్తగా వేసిన పైప్‌లైన్లు ఎంతో ఉపయోగపడుతున్నాయని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం రామంతాపూర్ పెద్ద చెరువు తూమును పరిశీలించి వరద నీటిని పరిశీలించారు. ఎస్‌ఎన్‌డిపి పైప్‌లైన్ల ద్వారా చెరువులో నీరు పెద్ద ఎత్తున రాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సిఎం కెసిఆర్, మంత్రి కేటిఆర్ సహకారంతో పనులు విజయవంతంగా చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎఇ పవన్, నేతలు వెంకటేశ్వరరెడ్డి, గడ్డం రవి, రఘుపతిరెడ్డి, ముత్యంరెడ్డి, ప్రసాద్‌గౌడ్, సోమిరెడ్డి, రవీందర్‌రెడ్డి, నగేష్, అజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైదాబాద్ డివిజన్ తొలి ఎసిపిగా వెంకన్ననాయక్



ఎసిపి వెంకన్ననాయక్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎసిపి సుబ్బరామిరెడ్డి

**సైదాబాద్, జూలై 27 ప్రభాతవార్త :** హైద్రాబాద్ కమీషనరేట్ పునర్ వ్యవస్థీకరణలో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన సౌత్ ఈస్ట్ జోన్ డిసిపిపరిధిలోని సైదాబాద్ పోలీస్ డివిజన్ నూతన ఎసిపిగా డి.వెంకన్న నాయక్ బాధ్యతలు చేపట్టారు. సైదాబాద్ ఎసిపి పరిధిలోకి మాదన్నపేట, సైదాబాద్ పోలీస్ స్టేషన్లు వస్తాయి. రాచకొండ ఎస్‌ఓటి ఎసిపిగా ఉన్న వెంకన్న నాయక్‌ను సైదాబాద్ ఎసిపిగా నియమిస్తూ డిజిపి అంజనీకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. సైదాబాద్ డివిజన్ తొలి ఎసిపిగా బాధ్యతలు చేపట్టిన వెంకన్ననాయక్‌ను ఇటీవల ఎసిపిగా పదోన్నతి పొందిన సైదాబాద్ ఇంఛార్జి ఇన్‌స్పెక్టర్ కె.సుబ్బరామిరెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఇన్‌స్పెక్టర్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు. కాగా సైదాబాద్ ఎసిపి కార్యాలయాన్ని సైదాబాద్ పోలీస్ స్టేషన్‌లోని మొదటి అంతస్తులో ఏర్పాటు చేశారు.

## వరదనీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి



జడ్‌సికి సమస్యను వివరిస్తున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

**హయత్‌నగర్, జులై 27 ప్రభాతవార్త:** హయత్‌నగర్ డివిజన్ పరిధి హైకోర్టు కాలనీ, భాగ్యలత బీడీఎల్ కాలనీల నుంచి వస్తున్న వరదనీటితో కిందనున్న కాలనీలన్నీ జలమయమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి జోనల్ కమిషనర్‌కు విన్నవించారు. గురువారం ఆయన జోనల్ కమిషనర్ పంకజతో కలిసి డివిజన్‌లోని పలు కాలనీలను సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పై కాలనీలనుంచి వస్తున్న వరదనీటితో ప్రజలు ఇళ్లనుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొందన్నారు. వర్షాకాలంలో ప్రతిఏడు ఇదే పరిస్థితి కొనసాగుతోందన్నారు. ఈ క్రమంలో జీహెచ్‌ఎంసీ మాన్‌సూన్ టీంతో కలిసి జేసీబీ సహాయంతో వరదనీటిని దిగువ ప్రాంతాలకు మళ్లించి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించారు. సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటా మని జోనల్ కమిషనర్ హామీనిచ్చారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారిణి ఉమ, డీఈఈ దామోదర్‌రావు, ఈఈ రమేష్, ఏఈ నరేంద్రతేజ పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని రక్షించి మణిపూర్‌ను కాపాడాలి




ఎల్‌బినగర్ క్రిస్టియన్ యూత్ వింగ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**మన్సూరాబాద్, జూలై 27 ప్రభాతవార్త:** మణిపూర్‌లో జరిగే మారణకాండను అరికట్టి ప్రజల మధ్య నెలకొన్న మతాల పోరును నిలువరించి శాంతిని నెలకొల్పాలని ఎల్‌బినగర్ క్రిస్టియన్ యూత్‌వింగ్ ఆధ్వర్యంలో బుధ వారం రాత్రి కాగడలతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ వింగ్ నాయకులు విప్పర్ల ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ప్రతీకగా వెలుగొందే దేశంలో కొన్ని దుష్టశక్తుల ప్రమేయంతో మణిపూర్‌లో అశాంతి నెలకొందని, వెంటనే రాష్ట్రపతి జోక్యం ప్రజాస్వామ్యాన్ని కాపాడి, శాంతిని నెలకొల్పేలా కృషిచేయాలన్నారు. ముఖ్యంగా మహిళలపై దారుణాలు జరుగుతున్న ప్రభుత్వ చర్యలు శూన్యమని, కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వీటిని అరికట్టాలన్నారు. అనంతరం సేవ్ మణిపూర్, సేవ్ డెమోక్రసి అంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొంగరి నర్సింహరావు, జైపాల్, నరేష్, శ్యామ్, సన్నీ, రాజ్‌కుమార్, సత్యం, జాన్, మేరీ, రెచెల్, వందన తదితరులు పాల్గొన్నారు.

## మూసారాంబాగ్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించాలి : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి



మూసారాంబాగ్ బ్రిడ్జిని పరిశీలిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి తదితరులు

**మలక్‌పేట, జూలై 27 ప్రభాతవార్త :** మూసారాంబాగ్ మూసి బ్రిడ్జి నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించాలని డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. మూసారాంబాగ్ బ్రిడ్జిని ఆమె సందర్శించి మూసి ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సంద్భంగా మాట్లాడుతూ హిమాయత్‌సాగర్ వద్ద మరో రెండు గేట్లు ఎత్తనున్నారని దీంతో ప్రవాహం మరింత పెరిగే అవకాశాలున్నాయని మూసి ఒడ్డున ఉన్న ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమతంగా ఉండాలని ఆమె కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని బ్రిడ్జి పనులు ప్రారంభించి, శాశ్వత పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ యాదవ్, సాయి కిరణ్, మల్లేష్, ఉదయ్, సంతోష్, మున్సిపల్ సిబ్బంది, పోలీసులు ఎస్‌ఐ జయంత్, ఎస్‌ఐ శృతి, ట్రాఫిక్ ఎస్‌ఐ వెంకటేష్, శానిటైజేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో సమస్యలు లేకుండా చూడాలి : సబితా ఇంద్రారెడ్డి



వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, జూలై 27 ప్రభాతవార్త:** ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలకు వరద ముంపు తదితర సమస్యలు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో గురువారం ఆమె మేయర్ ముడావత్ దుర్గదీప్‌లాల్‌చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కమీషనర్ వాణి, డిఇఇ గోపినాథ్ తదితరులతో కలిసి వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. స్థానిక మంత్రాల చెరువులోకి వచ్చి చేరుతున్న వరద నీటి పరిస్థితిని అదే విధంగా ట్రంక్‌లైన్‌లను పర్యవేక్షించారు. అదే విధంగా ఆర్‌సిఐ రోడ్డుపై చేరిన వర్షపు నీటిని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారీ వరా ్షలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలుగుకుండా యుద్ధ ప్రాతిపదికను చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో వరద నీరు సాఫీగా వెళ్లేటట్లు ఏర్పాట్లు చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఇ శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి పోరెడ్డి భాస్కర్‌రెడ్డిలతోపాటు స్థానిక కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

## చెరువును తలపిస్తున్న విశ్వనగరం : దేప



పొంగుతున్న డ్రైనేజీ పరిశీలిస్తున్న భాస్కర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, జూలై 27 ప్రభాతవార్త :** విశ్వనగరమని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నగరం పూర్తిగా చెరులను తలపిస్తుంటే కనిపించడం లేదా అని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. సరూర్‌నగర్‌డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌కాలనీ, జెబికాలనీ, డాక్టర్స్ కాలనీలలో భారీవర్షాలకు జలమయమైన రోడ్లను, నీట మునిగిన ప్రాంతాలను గురువారం భాస్కర్‌రెడ్డి సందర్శించి ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకు అవసరమైన డ్రైనేజీ వ్యవస్థ, కాలువల నిర్మాణం పట్ల ఎందుకు అశ్రద్ధ చూపిస్తున్నారో చెప్పాలన్నారు. వరదనీరు ప్రవహించి ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ వేసిన కాలువలు, డ్రైనేజీలే తప్ప టిఆర్‌ఎస్ ప్రభుత్వం చేసింది ఏం లేదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండి మధుసూదన్‌రావు, నల్లెంకి ధనరాజ్‌గౌడ్, పంతంగి రాముగౌడ్, ఇమ్రాన్‌అలీ, తాండ్ర భాస్కర్, ఖలీల్, సంతోష్‌కుమార్, ఆంజనేయులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మనోజ్‌కుమార్ తదితరులు

**వనస్థలిపురం, జూలై 27 ప్రభాతవార్త :** ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలను అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కేకును కట్ చేయించి ఆయనకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ చిన్న సమస్య వచ్చినా ముందుండి ఎమ్మెల్యే పరిష్కారాన్ని చూపుతున్నారని తెలిపారు. అనేక ప్రజాసంక్షేమ పథకాలను కూడా అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గాయత్రినగర్ ఫేజ్-4 అధ్యక్షులు గౌరిశెట్టి మనోజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి యజ్ఞమూర్తి, రవికిరణ్, కమిటీ సభ్యులు రామలింగేశ్వరరావు, తుపాకీ రవి, శ్రీనివాస్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, రఘు, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

## బాక్స్ డ్రైన్ పనుల పరిశీలన : కార్పొరేటర్ మీనా



బాక్స్‌డ్రైన్ పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్‌రెడ్డి

**నేరెడ్‌మెట్, జూలై 27 ప్రభాతవార్త :** వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని నేరెడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని యాప్రాల్ నాగిరెడ్డిచెరువునుండి కాప్రా చెరువు వరకు వేసిన బాక్స్‌డ్రైన్ పనులను ఆమె సంబంధిత అధికారులు, నాయకులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాక్స్‌డ్రైన్ పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌కు సూచిం చారు. వర్షాకాలంలో నీరు నిల్వకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎన్‌డిపి ఇఇ, డిఇ, ఏఇ ఇఇ లక్ష్మణ్, డిఇ మహేష్, ఏఇ సృజన, సర్కిల్ ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు : వాటర్ వర్క్స్ డీ.జి.ఎం భాస్కర్

**నేరెడ్‌మెట్, జూలై 27 ప్రభాతవార్త :** వర్షం కారణంగా డ్రైనేజీల్లో నిండిన నీటిని తొలగించి, వాహనదారులకు, ప్రజల కు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నట్లు వాటర్ వర్క్స్ డీ.జి.ఎం భాస్కర్ పేర్కొన్నారు. 4 రోజులుగా కురుస్తున్న వర్షానికి మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని డ్రైనేజీలు పూర్తిగా నిండి రోడ్డుపై ప్రవహిస్తూ వాహనదారులు, ప్రజలకు ఇబ్బందులు కల్గించడంపై ఫిర్యాదులు అందడంతో చర్యలు తీసుకునే దిశగా గురువారం సిబ్బందితో కలిసి సర్కిల్ పరిధిలోని పలుకాలనీల్లో డ్రైనేజీ నీటిని తొలగించినట్లు పేర్కొన్నారు. కాకతీయనగర్, రామక్రిష్ణపురం, హరిజన బస్తి, సఫిల్‌గూడ తదితర ప్రాంతాల్లో డ్రైనేజీ పూడికతీత పనులు తీయడం జరిగిందన్నారు. వర్షం వల్ల ఇబ్బందులకు గురవుతున్న ప్రజల తమకు తెలియజేయాలని వెంటనే వారికి సహాయం అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నాగార్జున, ఈశ్వర్, సూపర్‌వైజర్లు, సివరేజి సిబ్బంది పాల్గొన్నారు.